SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక   తెలుగు దినపత్రిక



epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక   తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



సంపుటి : 18   సంచిక : 241   ఎడిటర్ : విక్రం కుమార్   శనివారం 10, మే 2025   ప్రచురణ : హైదరాబాద్   పేజీలు: 8   వెల: రూ.5


## పాక్‌కు మళ్లీ భంగపాటు

- 26 ప్రాంతాల్లో డ్రోన్ దాడుల్ని తిప్పికొట్టిన భారత్
- విమానాశ్రయాలు, సైనిక కేంద్రాలపై ప్రయోగించినవి నిర్వీర్యం
- శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్, అవంతీపొరా ఎయిర్‌బేస్ సురక్షితం
- మూడోరోజూ దద్దరిల్లిన సరిహద్దు
- పంజాబ్, కశ్మీర్‌లలోని నగరాల్లో బ్లాకౌట్
- చొరబాట్లకు యత్నించిన ఏడుగురు ఉగ్రవాదుల హతం
- ప్రాదేశిక సైన్యం సేవల వినియోగానికి అనుమతి
- త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ
- భద్రతపై అమిత్ షా, రాజ్‌నాథ్ సమీక్షలు
- సరిహద్దు గ్రామాల జనం ఇళ్లలోనే ఉండాలని ఆదేశాలు
- పాక్ మనపైకి పంపిన 300-400 డ్రోన్లు తుర్కియే దేశానివే
- పౌర విమానాలే రక్షణ కవచంగా పాక్ దుశ్చర్యలు



2లో

## అగ్నివీరుడా వందనం

- యుద్ధ క్షేత్రంలో నేలరాలిన తెలుగుబిడ్డ
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌పై పోరాటం
- జమ్మూ కశ్మీర్‌లో అమరుడైన మురళీనాయక్
- శ్రీసత్యసాయి జిల్లా కళ్లితండాలో

2లో



## మాది టీ20 నమూనా

- తెలంగాణను చైనా ప్లస్‌గా తీర్చిదిద్దుతున్నాం
- విధానాల రూపకల్పన, అమలులో వేగంగా పనిచేస్తున్నాం
- రాష్ట్రాన్ని ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
- ఈ మేరకు దక్షిణాదికి ఊతమిచ్చేలా లోక్‌సభలో స్థానాలుండాలి
- 'ది హిందూ' సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**మే 9, సమయం న్యూస్, హైదరాబాద్:** ''అమెరికా, చైనాల మధ్య పన్నుల యుద్ధాన్ని మనం చూస్తున్నాం. ఈ సమయంలో తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను ఇక్కడే తయారయ్యేలా ప్రణాళికలు రూపొందించాం. చైనా ప్లస్‌గా తెలంగాణను

తరువాయి 2లో

## విషసర్పం.. తుర్కియే...

- ఆ దేశం డ్రోన్లనే భారత్‌పై ప్రయోగిస్తున్న పాకిస్థాన్
- ధ్రువీకరించిన ఫోరెన్సిక్ నిపుణులు

**మే 9, సమయం న్యూస్ :** చేసిన సాయానికి కృతజ్ఞత చూపక పోయినా పర్వాలేదు. ద్రోహం చేస్తే..! ఇప్పుడదే పని తుర్కియే చేస్తోంది. 2023లో ఆ దేశంలో భారీ భూకంపం సంభవించినపుడు సాయం ప్రకటించిన తొలి దేశం భారత్. 'ఆపరేషన్ దోస్త్' పేరిట భారీగా మానవతా సాయాన్ని అందించింది. బాధితులకు ఆహారం, మందులు సరఫరా

తరువాయి 2లో





## జులైలోగా హంద్రీనీవా విస్తరణ

- ఆ నెల 10న నేనే వచ్చి నీరు విడుదల చేస్తా
- ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలో 6.02 లక్షల ఎకరాలకు సాగునీరు
- సీఎం చంద్రబాబు వెల్లడి

**మే 9, సమయం న్యూస్, ఉరవకొండ:** హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు సాకారమైతే రాయలసీమ రతనాల సీమగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు విస్తరణ పనులను జులైలోగా పూర్తి చేస్తామని ప్రకటించారు. 770 కిలోమీటర్ల పొడవుతో ఆసియాలోనే అతి పెద్దదైన హంద్రీ నీవాకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే.. తాను ముందుకు తీసుకెళ్లానన్నారు. గతంలో బచావత్ అవార్డు కింద కేటాయింపులున్న ప్రాంతానికి మాత్రమే నీరు అందించేవారని.. మిగులు జలాలు వాడుకునే హక్కును గుర్తించి హంద్రీ నీవా, గాలేరునగరి పథకాలకు శ్రీకారం చుట్టింది తెదేపానే అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి శుక్రవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గ పరిధి లోని వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను పరిశీలించారు. అక్కడే ప్రజావేదికపై మాట్లాడారు. 'ఒకప్పుడు అనంతపురం జిల్లాలో వేరుసెనగ తప్ప మరో పంట కనిపించేది కాదు. 10 సార్లు పంట పెడితే రెండుసార్లే చేతికొచ్చేది. అలాంటి పరిస్థితుల్లో మొట్టమొదటగా తెదేపా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించింది. డ్రిప్ విధానం తీసుకొచ్చాక చాలామంది రైతులు ఉద్యాన పంటల సాగులో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు.

తరువాయి 2లో

## జర్నలిస్టులకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు



- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


**మే 9, సమయం న్యూస్,** నాంపల్లి, : అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన విలేకరులు, వృత్తి నిర్వహణలో చనిపోయిన వారి కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న వారిని ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ

తరువాయి 2లో

## పోరు కొనసాగితే... పాక్ గుల్లే!

- ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలతో సతమతం
- యుద్ధంతో పూర్తిగా దివాలా తీయనున్న దాయాది

2లో



# పాక్‌కు మళ్లీ భంగపాటు...

**జమ్మూ/శ్రీనగర్, దిల్లీ :** దాయాది దేశం పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో శుక్రవారం పగటిపూట కాస్త ప్రశాంతత నెలకొన్నా చీకటి చిక్కబడిన తర్వాత మరోసారి భారత్‌పై దుస్సాహసానికి ఒడిగట్టింది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాలపైకి వరసగా డ్రోన్లు పంపింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపోరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని పంపిన డ్రోన్లను భారత సైన్యం విజయవంతంగా నిర్వీర్యం చేసి సత్తా చాటుకుంది. డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడాలనే ప్రయత్నాన్ని గురువారమే సైన్యం తిప్పికొట్టగా ఏమాత్రం బుద్ధిమారని పాక్ మరోసారి విఫలయత్నం చేసి, చేతులు కాల్చుకుంది. జమ్మూ, ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించింది. బారాముల్లా జిల్లాలో పాక్ డ్రోన్లను సైన్యం పేల్చివేస్తుంటే ఆకాశమంతా వెలుగులు కనిపించాయి. సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబు పేలుళ్లు వినిపించడంతో అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. ఆ మేరకు ప్రజలకు సూచనలు జారీ అయ్యాయి. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి జమ్మూ, సాంబ జిల్లాల్లో ఫిరంగులతో భారీగా శతఘ్నులు విరుచుకుపడ్డాయి. వాటితోపాటు పఠాన్‌కోట్, ఉధంపుర్, నగ్రోటా, జైసల్మేర్, అఖ్నూర్ ప్రాంతాలపైకి పాక్ పంపిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది. శ్రీనగర్ ప్రజలకు ముందు జాగ్రత్తలు చెప్పడానికి మసీదుల్లోని లౌడ్ స్పీకర్లను వాడాల్సి వచ్చింది. జమ్మూ డివిజన్ ఉధంపుర్‌లో పూర్తిగా బ్లాక్ అవుట్ పాటించారు. ఆ ప్రాంతంలో భారీగా సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి. జమ్మూ, అఖ్నూర్, జైసల్మేర్, హరియాణాలోని అంబాలా, పంచ్‌కుల, పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్, అమృత్‌సర్, హోశియార్‌పుర్, మోగా, జలంధర్, ఫజిల్కా సహా పలు సరిహద్దు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

**అటువైపు భారీ నష్టం?**

పుంఛ్, రాజౌరీ, ఉరీ సెక్టార్లలో దాడుల్ని భారత సైన్యం తిప్పికొట్టినప్పుడు పాక్‌కు పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. మరో సరిహద్దు రాష్ట్రమైన రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో గగనతల దాడులకు పలుమార్లు హెచ్చరికలు జారీ అయ్యాయి. పాక్ నుంచి వస్తున్న డ్రోన్లను గాల్లోనే మన వ్యవస్థలు పేల్చేశాయి. పోఖ్రాన్‌లోనూ సైరన్లు మోగించి విద్యుత్తు నిలిపేశారు. జోధ్‌పుర్, బాడ్‌మేడ్, శ్రీగంగానగర్ వంటిచోట్లా పూర్తిగా చీకట్లు అలముకున్నాయి. ఈ రాష్ట్రంలోని ఐదు సైనిక స్థావరాలపై పాక్ దృష్టి పడటంతో అత్యంత అప్రమత్తత ప్రకటించారు. కశ్మీర్ లోయలోనూ బ్లాకౌట్ పాటించారు. ఇళ్లలోనే ఉండాలని, లైట్లు ఆపేయాలని పోలీసులు సూచించారు. జమ్మూలో, దక్షిణ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. జమ్మూ, సాంబా, పఠాన్‌కోట్ జిల్లాల్లో డ్రోన్లను గుర్తించి కూల్చివేసినట్లు రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ఉధంపుర్, నగ్రోటాల్లోనూ డ్రోన్లకు ఇదే గతి పట్టించారు.

**దీటుగా బదులిచ్చాం**

చీకట్లో దొంగదెబ్బ కొట్టడానికి పాకిస్థాన్ గురువారం రాత్రి వేర్వేరు రూపాల్లో చేసిన అన్ని ప్రయత్నాలకు దీటుగా జవాబిచ్చినట్లు భారత సైన్యం ప్రకటించింది. పశ్చిమ సరిహద్దులో డ్రోన్లు, మందుగుండు సామగ్రితో విరుచుకుపడిన పాక్‌కు తగిన రీతిలో సమాధానం లభించిందని తెలిపింది. జమ్మూలో పాక్ సరిహద్దు ద్వారా మన దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఏడుగురు ఉగ్రవాదుల్ని సైన్యం మట్టుబెట్టింది. పాక్ ప్రయోగించిన ఫిరంగి గుళ్ల వల్ల పుంఛ్ జిల్లాలో ఒక పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. పెద్దశబ్దాలతో పేలుళ్లు సంభవించగా వెంటనే సైరన్లు మోగించి, విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. విమానాశ్రయాలు, కీలకమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచారు. అత్యవసర వ్యవస్థల పనితీరును కేంద్రం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. అవసరమైతే ప్రాదేశిక సైన్యం (టీఏ) సేవల్ని వినియోగించుకునేందుకు కేంద్ర సర్కారు అనుమతి మంజూరు చేసింది. రాష్ట్రాల్లో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో ఆస్తులకు, ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా మరిన్ని చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ ఇళ్లలోనే ఉండాలని, బాల్కనీల్లోకి రావద్దని చండీగఢ్‌లో సైరన్లు మోగించారు. దిల్లీలో పలుచోట్ల సైరన్లతో హెచ్చరించే వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో కనీసం 24 విమానాశ్రయాల్లో ఈ నెల 15 వరకు పౌరవిమాన సర్వీసుల రాకపోకలను నిలిపివేశారు. చండీగఢ్, శ్రీనగర్, అమృత్‌సర్, లుధియానా, భుంటార్, కిషన్‌గఢ్, పటియాలా, శిమ్లా, ధర్మశాల, బఠిండా, జైసల్మేర్, జోధ్‌పుర్, లేహ్, బీకానేర్, పఠాన్‌కోట్, జమ్మూ, జామ్‌నగర్, రాజ్‌కోట్, భుజ్ తదితర విమానాశ్రయాలను మూసివేసినట్లు పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. మార్కెట్లు, రైల్వేస్టేషన్లు, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘా పెంచారు. బాంబు నిర్వీర్యక దళాలతో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# జులైలోగా హంద్రీనీవా విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడి రైతులకు నీరందిస్తే బంగారం పండించగలరు. అందుకే హంద్రీ నీవాకు అత్యంత ప్రాధాన్యమిచ్చి, బడ్జెట్‌లో నిధులు కేటాయించాం. మొదటి ఫేజ్‌లో 10 మీటర్ల నుంచి 16.5 మీటర్లకు వెడల్పు చేయడంతో పాటు రెండో ఫేజ్‌లో లైనింగ్ చేపట్టాం. వెడల్పు, విస్తరణ కారణంగా కాలువ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరుగుతుంది. 5 నెలల్లో పనులు పూర్తి చేయాలన్నది లక్ష్యం. వచ్చే నెలాఖరుకు మొదటి దశ పనులు పూర్తి చేస్తాం. జులై 10న మళ్లీ నేనే వచ్చి నీరు విడుదల చేస్తా. దీంతోపాటు సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటిని రాయలసీమకు తరలించేందుకు పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపడతాం. దీనికి రూ.81 వేల కోట్లు అవసరం. అయినా వెనకడుగు వేయకుండా ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**రూ.3,873 కోట్లతో పనులు**

హంద్రీ నీవాలో 554 కి.మీ. మేర లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు కేటాయించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఫేజ్ 1లో రూ.696 కోట్లు, ఫేజ్ 2లో రూ.1,256 కోట్లతో పనులు చేపట్టామన్నారు. పుంగనూరు బ్రాంచ్ కాలువకు రూ.480 కోట్లు, కుప్పం బ్రాంచ్ కాలువకు రూ.197 కోట్లు కేటాయించి పనులు చేపట్టామన్నారు. పనులు పూర్తయితే ఫేజ్ 1లో కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాలలో 2,906 ఎకరాలు, అనంతపురంలో 1.18 లక్షల ఎకరాలు, ఫేజ్ 2లో అనంతపురం జిల్లాలో 33,617 ఎకరాలు, శ్రీసత్యసాయి జిల్లాలో 1.93 లక్షల ఎకరాలు, వైఎస్సార్ జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరులో 1.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. మొత్తంగా 6.02 లక్షల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో హంద్రీ నీవాకు రూపాయి కూడా ఖర్చు చేయలేదని సీఎం విమర్శించారు. అభివృద్ధితో పాటు పెద్దఎత్తున సంక్షేమం అందిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. 63 లక్షల మందికి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామన్నారు. పింఛన్లకే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. దీపం పథకం కింద 3 సిలిండర్లు ఇస్తున్నామని.. సిలిండర్లకు బదులుగా ఖాతాలో నగదు జమ చేసే ఆలోచనలో ఉన్నామని చంద్రబాబు వెల్లడించారు.

# అర్హులైన జర్నలిస్టులకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

రూపొందిస్తామని వెల్లడించారు. విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీ పెన్షన్; అనారోగ్యం, ప్రమాదాలకు గురై అచేతన స్థితిలో ఉన్న వారికి మంత్రి శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని మీడియా అకాడమీ కార్యాలయంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన తెలంగాణ మీడియా అకాడమీ భవనానికి మరమ్మతులు పూర్తిచేసి ఈ నెలాఖర్లోగా ప్రారంభిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీని వారి సంక్షేమానికి అకాడమీ ఖర్చుపెడుతుందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1 లక్ష ఆర్థిక సహాయంతోపాటు 5 ఏళ్ల వరకూ నెలకు రూ.3వేల చొప్పున పెన్షన్ అందజేస్తున్నామని చెప్పారు. వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల కింద 1 నుంచి 10వ వరకు చదివే వారికి నెలకు రూ.1000 చొప్పున గరిష్ఠంగా ఇద్దరికి అందిస్తున్నామన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పోరు కొనసాగితే... పాక్ గుల్లే!

భారత్‌తో కొనసాగుతున్న ఉద్రిక్త వాతావరణం పాకిస్థాన్‌ను ఆర్థికంగా కుదేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ ఆర్థిక రేటింగ్స్ ఏజన్సీ మూడీ అంచనాల ప్రకారం యుద్ధాన్ని భరించే పరిస్థితి పాక్‌కు ఏమాత్రం లేదు. అంతర్గత ఖజానా పూర్తిగా ఖాళీఅయి చాలాకాలమైంది. ఆహార పదార్థాల నుంచి పెట్రోలు వరకూ అనేక నిత్యావసరాలకు దిగుమతులపైనే ఆధార పడే ఆ దేశానికి విదేశీ మారక ద్రవ్య నిల్వలు చాలా అవసరం. అవిప్పుడు దాదాపు నిండుకున్నాయి. ప్రస్తుతమున్న నిల్వలు మూడు నెలల దిగుమతులకు మాత్రమే సరిపోతాయి. యుద్ధం నేపథ్యంలో అదనపు వనరులు సమకూర్చుకోవాలి. కానీ పాక్‌ను ఆర్థికంగా ఆదుకోవటానికి ఎవ్వరూ ఇప్పుడు ముందుకు వచ్చేలా లేరు. అంతర్జాతీయ ఆర్థిక వివరాలు అందించే సీఈఐసీ ప్రకారం... డిసెంబరు 2024 నాటికి పాకిస్థాన్ అప్పు 131 బిలియన్ డాలర్లు! తాజాగా అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) ముందు మరోసారి సహాయం కోసం చేయి చాచింది.

**ఆర్థికంగా దివాలా..**

పాక్ జీడీపీలో అప్పుల వాటా ఇప్పటికే 75శాతానికి చేరుకుంది. అప్పుల కుప్పగా ప్రపంచదేశాల్లో ముద్ర పడింది. పేదరికం, నిరుద్యోగం, ఆరోగ్య సేవల లోపం వంటి సామాజిక సమస్యలు ఆ దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. వీటిని ఎదుర్కోవడమే కష్టమైన తరుణంలో యుద్ధ సన్నాహాలు పాక్‌కు అసాధ్యంగా మారనున్నాయి. మరోవైపు బయట నుంచి నిధులు వచ్చే మార్గాలూ అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇప్పటికే ఇతర దేశాల నుంచి తీసుకున్న అప్పులు కొండలా పేరుకుపోవడంతో వాటిని తీర్చేందుకు సతమతమవుతున్న దాయాది దేశం.. యుద్ధం సృష్టించే భారాన్ని మోసే పరిస్థితి లేదు. పరిమిత ఘర్షణలతో కూడిన సైనిక ప్రతిష్టంభన సైతం పాకిస్థాన్‌కు అంతులేని నష్టాన్ని కలిగిస్తుందని అంచనా వేస్తున్నారు. తీవ్ర ద్రవ్యోల్బణంతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్థాన్‌కు ప్రపంచంలోనే అత్యధిక వృద్ధి రేటుతో దూసుకెళుతున్న భారత్‌తో యుద్ధం ఏమాత్రం శ్రేయస్కరం కాదని నిపుణులు చెబుతున్నారు.

**అటు ఇంటిపోరు...**

అటు ఆర్థిక ఇబ్బందులకు తోడు... రాజకీయంగా, సామాజికంగా కూడా పాక్‌లో పరిస్థితి అదుపు తప్పుతోంది. బలూచిస్థాన్‌లో జరుగుతున్న వేర్పాటువాద ఉద్యమం ప్రభుత్వానికే కాదు, సైన్యానికీ సవాలు విసురుతోంది. తరచూ జరుగుతున్న దాడులతో అక్కడ




అదనపు బలగాలను మోహరించాల్సి వస్తోంది. పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని అక్కడ వెచ్చిస్తోంది. ఇటీవల జరిగిన జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్‌తో ఆ ప్రాంతంపై పట్టుకోల్పోయినట్లయింది. అఫ్గానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతోనూ పాక్‌కు పొసగటం లేదు. ఇంకోవైపు సింధ్‌లో ఇండస్ నదిపై కొత్త కాలువల నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. ఒకరకంగా అంతర్యుద్ధ పరిస్థితులను పాకిస్థాన్ ఎదుర్కొంటోంది.

**సైనికులకూ అంతంతే...**

దేశ భద్రతలో కీలకమైన రక్షణవ్యవస్థ కూడా బలోపేతంగా ఏమీ లేదు. ఆర్థిక, సామాజిక పరిస్థితుల ప్రభావం సైన్యంపైనా పడుతోంది. ఇప్పటికే సరిహద్దుల్లో ఉన్న సైనికులకు సరైన ఆహారం అందడం లేదని గగ్గోలు పెడుతున్నారు. కిరోసిన్, పెట్రోలు వంటివాటినీ అవసరాలకు అందించలేకపోతున్నారు. అరకొర సౌకర్యాలతో భారత్ వంటి శక్తిమంతమైన దేశాన్ని ఎక్కువ రోజులు ఎదుర్కోలేమని పాక్ రక్షణ నిపుణులు తేల్చి చెబుతున్నారు. 14 రోజుల పాటు యుద్ధం కొనసాగిస్తే భారత్ రూ.2.50 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేయాల్సి ఉంటుందని... పాకిస్థాన్ కూడా ఇదే స్థాయిలో ఆర్థిక వనరులు వినియోగించాల్సి ఉంటుందని ముంబయికి చెందిన థింక్ ట్యాంక్ స్ట్రాటజిక్ ఫోర్‌సైట్ గ్రూప్ విశ్లేషించింది. ఇదే జరిగితే పాక్‌పై కోలుకోలేని భారం పడుతుంది. మరోవైపు ఉద్రికత్తలు పెరిగే కొద్దీ భారత్ కూడా పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల దేశ ఆర్థిక సామర్థ్యానికి 3 శాతం నష్టం కలుగుతుందని అంచనా వేస్తున్నారు.

# అగ్నివీరుడా వందనం..

గోరంట్ల: 'ఆపరేషన్ సిందూర్'లో తెలుగుబిడ్డ వీరమరణం పొందారు. సరిహద్దుల్లో దేశమాత కోసం పోరాడుతూ నేలకొరిగాడు. మారుమూల తండాలో నిరుపేద కుటుంబంలో జన్మించిన మురళీనాయక్ (25)కు చిన్నతనం నుంచి సైన్యంలో చేరాలని కోరిక. అదే మక్కువతో కష్టపడి ఆర్మీలో చేరారు. కొద్దిరోజులుగా జమ్మూ కశ్మీర్ సరిహద్దులో సేవలు అందిస్తూ గురువారం అర్ధరాత్రి పాక్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో అమరుడయ్యారు. మురళి స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండా. తండ్రి శ్రీరాంనాయక్, తల్లి జ్యోతిబాయి. మురళికి చిన్నతనం నుంచి దేశభక్తి ఎక్కువని.. అందుకే రైల్వేలో వచ్చిన ఉద్యోగాన్ని కూడా వదిలి ఆర్మీలో చేరారని గ్రామస్థులు, బంధువులు తెలిపారు. 2022 డిసెంబరులో గుంటూరులో జరిగిన ఎంపిక ప్రక్రియలో అగ్నివీర్‌గా సెలెక్ట్ అయ్యారు. తొలుత పంజాబ్, అస్సాంలలో పనిచేసినట్లు తండ్రి శ్రీరాంనాయక్ చెప్పారు రెండున్నరేళ్ల సర్వీసు పూర్తికావడంతో మరో ఏడాదిన్నరలో అగ్రిమెంట్ పూర్తి చేసుకుని వస్తాడని కలలుకంటున్న తల్లిదండ్రులు.. మురళి వీరమరణం గురించి తెలిసి దుఃఖసాగరంలో మునిగిపోయారు. తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**ఏకైక సంతానం..**

మురళి తల్లిదండ్రులు తమ ఏకైక కుమారుడిని ఉన్నత స్థాయిలో చూడాలని ఆశించారు. ఇందుకోసం ఎన్ని కష్టాలకైనా సిద్ధమై పనుల కోసం ముంబయికి వెళ్లారు. అక్కడ తండ్రి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుండగా, తల్లి ఇళ్లలో పనులు చేస్తున్నారు. మురళిని నాగినాయని చెరువు తండాలో అమ్మమ్మ దగ్గర ఉంచి చదివించారు. మురళి పదో తరగతి వరకు సోమందేపల్లిలో, ఇంటర్మీడియట్, డిగ్రీ అనంతపురంలో పూర్తి చేశారు. శ్రీరాంనాయక్, జ్యోతిబాయి దంపతులు తండాలో మంగళవారం జరిగిన జాతరలో పాల్గొనడానికి ముంబయి నుంచి వచ్చారు. బంధువులు, సన్నిహితులతో ఆనందంగా గడిపారు. అంతలోనే ఈ దుర్వార్త వినాల్సి వచ్చిందని రోదిస్తున్నారు. 'పంజాబ్‌లో పని చేస్తున్నట్లు చెప్పాడే తప్ప జమ్మూ కశ్మీర్‌లో డ్యూటీ అని మాకు చెప్పనేలేదు' అని మురళి తండ్రి శ్రీరాంనాయక్ తెలిపారు. 'గురువారం ఉదయం మాతో వీడియో కాల్ మాట్లాడాడు. తాను బాగున్నానని చెప్పాడు. మేం ఎలా ఉన్నామని అడిగాడు. అంతలోనే ఈ దుర్వార్త వినాల్సి వచ్చింది' అంటూ బంధువులు ఆవేదన వ్యక్తంచేశారు.

# విషసర్పం.. తుర్కియే

(మొదటిపేజీ తరువాయి)

చేయడానికి ప్రత్యేకంగా కిసాన్ డ్రోన్లను మోదీ ప్రభుత్వం పంపింది. అప్పుడు మనం మానవత్వాన్ని చూపితే దాన్ని మరిచి ఇప్పుడు భారత్‌పై దాడికి పాకిస్థాన్‌కు డ్రోన్లను పంపింది.

**తొలి నుంచీ ద్వేషమే..!**

పాకిస్థాన్ గురువారం భారీస్థాయిలో భారత్‌పై డ్రోన్ దాడులు చేసింది. దాదాపు 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించింది. వాటిని భారత్ కూల్చివేసింది. ఆ శకలాలను ఫోరెన్సిక్ నిపుణులు పరీక్షించారు. అవన్నీ తుర్కియేకు చెందిన 'అసిస్ గార్డ్ సోనగర్' డ్రోన్లుగా ధ్రువీకరించారు. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌కు తొలి నుంచీ భారత్ అంటే విపరీతమైన ద్వేషం. ఆ విషయాన్ని అనేక సందర్భాల్లో ఆయన బహిరంగంగా వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రపంచమంతా ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తున్న సమయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఎర్డోగాన్ కలిశారు. ఆ దేశానికి వత్తాసు పలికారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించలేదు సరికదా.. మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు సానుభూతి కూడా వ్యక్తం చేయడానికి ఆయన ఇష్టపడలేదు.

**ఓ ప్రణాళిక ప్రకారం..**

పహల్గాం ఉగ్రదాడి జరగగానే పాకిస్థాన్‌పై భారత్ దాడి చేస్తుందని తుర్కియే ముందుగానే ఊహించింది. ప్రపంచమంతా భారత్‌కు సంఘీభావం తెలుపుతున్న సమయంలో ఆరు సైనిక విమానాల్లో పాక్‌కు ఆయుధాలను ఎర్డోగాన్ ప్రభుత్వం పంపింది. తుర్కియే సి130ఈ హెర్క్యులస్ విమానం గత నెల 28న పాకిస్థాన్‌లో దిగిన విషయాన్ని అంతర్జాతీయ గగనతల నిఘా సంస్థలు కూడా గుర్తించాయి. అయితే ఇంధనం నింపుకొనేందుకు తమ యుద్ధ విమానం దిగిందని ప్రకటనిచ్చి తుర్కియే తప్పించుకొనే ప్రయత్నం చేసింది. తర్వాత ఓ యుద్ధనౌకను కూడా కరాచీ నౌకాశ్రయానికి పంపింది. ఇప్పుడు ఆ ఆయుధాలనే భారత్‌పై పాకిస్థాన్ ప్రయోగిస్తోంది. పహల్గాం దాడి జరిగిన తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్‌కు మద్దతిస్తూ ప్రకటనలిచ్చాయి. కశ్మీర్ అంశంలో గతంలో ఎర్డోగాన్ అనేక సార్లు అంతర్జాతీయ వేదికలపై బహిరంగంగా భారత్‌పై విమర్శలు గుప్పించారు.

# మాది టీ 20 నమూనా

(మొదటిపేజీ తరువాయి)

తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఇతర పరిశ్రమల స్థాపనకు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నాం. విధానాల రూపకల్పన, అమలులో టీ20 మోడల్‌లో పనిచేస్తున్నాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'ది హిందూ' పత్రిక బెంగళూరులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో శుక్రవారం ఆయన జూమ్ మాధ్యమం ద్వారా పాల్గొని మాట్లాడారు. ''దావోస్ వేదికగా తెలంగాణకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. ఏపీలోని మచిలీపట్నం నుంచి తెలంగాణకు రహదారి నిర్మాణం ద్వారా డ్రైపోర్టుకు శ్రీకారం చుడుతున్నాం. నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించనున్నాం. గుజరాత్ మోడల్‌కు కాలం చెల్లింది. అది నరేంద్రమోదీ మోడల్ వాట్సప్ యూనివర్సిటీ. అందులో ప్రచారానికే పెద్దపీట వేస్తారు. పనులు చేసి అభివృద్ధిని కళ్ల ముందు నిలపడమే మా మోడల్. కేంద్రం కూడా దీన్ని అనుసరించాల్సిందే. గత ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు తెలంగాణ అభివృద్ధికి తమవంతు కృషిచేశారు. ఇప్పుడు నా వంతుగా ప్రయత్నిస్తున్నా. తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధిని సాధించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం.

**లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించాలని కుట్ర**

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలన్నీ తీవ్రంగా నష్టపోతాయి. ఇప్పుడున్న సీట్ల నిష్పత్తి ప్రాతిపదికన చేసినా మాకు నష్టమే. లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యాన్ని కనిష్ఠానికి తగ్గించాలని కేంద్రం చూస్తోంది. ఒక వ్యక్తి, ఒక పార్టీ శాశ్వతంగా దేశాన్ని పాలించాలన్నది వారి ఆలోచన. దేశ ఆర్థిక వ్యవస్థకు ఏ రాష్ట్రమైతే ఊతమిస్తుందో... ఆ స్థాయిలో దానికి సీట్లను కేటాయించాలి. ఆ లెక్కన దక్షిణాదికి 33% సీట్లను ప్రత్యేకించాలి. అప్పుడే లోక్‌సభలో మా గళం వినిపిస్తుంది. కేసీఆర్ నేతృత్వంలోని భారాస పార్టీ కూడా ఇదే ఆలోచనతో చెన్నై సమావేశానికి హాజరైంది. ముందుగా అన్ని రాజకీయ పార్టీలను ఈ అంశంపై కేంద్రం చర్చకు పిలిచి, ఏ ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన చేస్తారనేది చర్చించాలి.

**సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించే గణన**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... కులగణన చేపడతామని రాహుల్‌గాంధీ పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు. అందుకే తెలంగాణలో కులగణన చేపట్టాం. నిజానికి మేం చేసింది... సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, కుల సర్వే. సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించడానికి ఇది దోహదపడుతుంది.




## ఆపరేషన్ సిందూర్ విజయం సాధించాలి

కూకట్‌పల్లి మేడ్చల్ మల్కాజిగిరి, మే 9, సమయం న్యూస్ : ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.



## గోల్నాక డివిజన్ లో 38 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

అంబర్ పేట,మే 9 (సమయం న్యూస్) : అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు కార్పొరేటర్ శ్రీమతి దూసరి శ్రీనివాస్ లావణ్య గౌడ్ తో కలిసి మారుతి నగర్ లో 38 లక్షల రూపాయల తో సిసి రోడ్లు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బస్తీ నాయకులు బి.ఆర్.ఎస్ సీనియర్ లీడర్లు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మహారాణ ప్రతాప్ జయంతి 2025: సాయి ఆదర్శ యువతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

బోధన్ పట్టణం, మే 9, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో శుక్ర వారం రోజున మహారాణ ప్రతాప్ 486 వ జయంతోత్సవం సంద ర్భంగా సాయి ఆదర్శ యువతి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా పద్మసింగ్ పాల్గొని మాట్లాడారు. మహారాణ ప్రతాప్ 1540 మే 9న రాజస్థాన్ రాష్ట్రంలోని చితోడులో ఉదయ్ సింగ్, జేవంత్ బాయ్ దంపతులకు జన్మించారు. ఆయన గుర్రం పేరు చేతక్. మహారాణ ప్రతాప్ మేవార్ ప్రాంతానికి రాజుగా పేరుగాంచారు. భారతదేశ చరిత్రలో ఆయన సాహసం, త్యాగం, ధైర్యం స్వాతంత్ర పోరాటానికి ఆదర్శంగా నిలిచాయి. ఆయన తల్లి మాతృభూమి కోసం ప్రాణాలను అర్పించేందుకు సైనికుల్ని సన్నద్ధం చేశారు. తినడానికి తిండి లేకపోయినా గడ్డి రొట్టెలతో పోరాటం కొనసాగించారు. 1597 జనవరి 9న చావండీ వేట సమయంలో గాయపడి మహారాణ ప్రతాప్ పరమపదించారు. ఆయన ధర్మం, సంస్కృతి, స్వాతంత్రం కోసం పోరాడి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ మహారాజు జయంతిని స్థానికులు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో మదన్ సింగ్, పద్మాసింగ్, రాజేందర్ సింగ్, గోపి సింగ్, సంజయ్ సింగ్, విజయ్ సింగ్, రంజిత్ సింగ్, అక్షయ్ సింగ్, గీత సింగ్, రన్వీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మెప్మాలో అవినీతిపై చర్యలు చేపట్టాలి

- ముని్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సిఐటియు నాయకులు


గజ్వేల్, మే 9 : మహిళా సంఘాలను మోసం చేసి లక్షల రూపాయలు కాజేసిన మెప్మా సీవో, ఆర్పీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులకు మహిళా సంఘాల సభ్యులతో కలిసి సిఐటియు నాయకులు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ మహిళా సంఘాలైన చైతన్య, లీల శ్రీ, సావిత్రిబాయి, శివశంకర్, నెహ్రూ, మానస తదితర గ్రూపులలో గ్రూప్ సభ్యులకు తెలియకుండా వాళ్ళ అకౌంట్లో



నుండి డబ్బులు డ్రా చేసినట్టుగా గత నెల రోజుల నుండి గజ్వేల్ పట్నంలో చర్చ జరుగుతుందన్నారు. అంతే కాకుండా గ్రూప్ సభ్యులు ఇప్పటికీ పలు దఫాలుగా స్థానిక మున్సిపల్ కమిషనర్, పోలీసులకు, మెప్మా పీడీకి, కలెక్టర్ కి, ప్రజావాణి లో కూడా వినతి పత్రం అందించారు. కానీ ఇంతవరకు జిల్లాస్థాయి అధికారులు కానీ, స్థానిక అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. రోజువారి కూలి చేసుకొనే కూలీలు గ్రూపులో ఉంటామని గ్రూప్ సభ్యులుగా జమ చేసి గ్రూపులో చేర్చుకొని వారికి తెలియకుండానే ఒక్కొక్క గ్రూపు నుండి రూ. 10 నుండి రూ. 20 లక్షల చొప్పున సుమారు కోటి రూపాయలకు పైగా వాడుకున్నట్టుగా తెలుస్తుందని ఆరోపించారు. ఇప్పటికే ఆర్ పి కృష్ణ లీల స్వయంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ కి రూ. 67 లక్షల రూపాయలు సి ఓ కు ఇచ్చారని రాతపూర్వకంగా వివరించిందన్నారు. తాము మోసపోయామని మహిళా సంఘాల గ్రూపుల సభ్యులు హనుమంత రెడ్డికి తమ బాధ వ్యక్తం చేసిన నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారన్నారు. మెప్మా సిఓపై హారతి పై ఫిర్యాదు చేసి వారి పొట్ట కొట్టొద్దని వెల్లడించినట్లు సిఐటియు నాయకులు రమణాకర్ విలేకరులతో వెల్లడించారు. ఈ అవినీతిలో పిడి హనుమంత్ రెడ్డి భాగస్వామ్యం కూడా ఉన్నట్లు వారు ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు మెప్మాలో జరిగిన అవినీతి పై విచారణ జరిపి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పోలీస్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం ఎమ్మెల్యే కు తగదు

తొగుట మే 9 (సమయం న్యూస్) : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అవినీతి గురించి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. బిఆర్ఎస్ హయంలోనే పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు నడిపించారు. బిఆర్ఎస్ పాలనలో డ్రగ్స్ కల్చర్ తెచ్చి తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పొడగొట్టారు. బిఆర్ఎస్ పాలనలో పోలీసు వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడి ఎంతో మంది వ్యక్తుల వ్యక్తిగత సమాచారం సేకరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు నేడు తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థను కించ పరిచేలా మాట్లాడటం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి తగదన్నారు. శుక్రవారం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన



నాటి నుండి ప్రభుత్వం దిగి పోయే వరకు ఫోన్ ట్యాపింగ్ లు చేసి పోలీసులను ఇష్టారీతిన వాడుకొని ఎక్కడో ఒక చోట పోలీసులు లంచం తీసుకొని పట్టు బడితే మొత్తం పోలీసు వ్యవస్థనే అవినీతి మయం అయిందని కించపరిచేలా మాట్లాడిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి హాయంలో జరిగిన అవినీతి పై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. రాత్రి పగలు తేడాలేకుండా ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్న పోలీసులను వారి ఆత్మ స్థైర్యం దెబ్బతినేలా దుబ్బాక ఎమ్మెల్యే మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బెల్టు షాపులు నడుస్తున్నాయని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో మద్యం ఏరులై పారలేదా అని ప్రశ్నించారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు నడిపించి గ్రామాల్లో యువతను మద్యానికి బానిసలుగా చేశారని ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ హాయంలో ఎన్ని బెల్టు షాపులు నడిచాయి, ప్రస్తుతం ఎన్ని ఉన్నాయో గ్రామాల్లోకి వెళ్లి చెక్ చేయడానికి ఎమ్మెల్యే రావాలని సవాల్ విసిరారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, గత ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు ఇచ్చి ప్రలోభాలకు గురిచేసి దొడ్డి దారిలో ఎమ్మెల్యే గా గెలిచిన ఆయనకు అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత కోల్పోయారని ఎద్దేవా చేశారు. ఎంపీగా ఉన్న సమయంలో యువత కు పరిశ్రమలు, విద్యా సంస్థలు కావాలని కోరాల్సింది పోయి తమ ప్రాంతానికి పబ్బు కావాలని కోరిన వ్యక్తి నేడు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా దుబ్బాక ఎమ్మెల్యే ప్రజలకు మంచి చేసే విధంగా ఆలోచించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కోర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, నాయకులు విజయ్ పాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, ప్రతీక్ రెడ్డి తెలిపారు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు నిదర్శనం అధికారి జగతి నాగేందర్

- * ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- * నాగేందర్ కు ఘనంగా సన్మానం చేసిన మద్దెల మిత్రబృందం


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 9(సమయం న్యూస్): నిజాయితీగల వ్యక్తి అధికారి జగతి నాగేందర్ అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా పదోన్నతి బాధ్యతలు చేపట్టిన కొత్తగూడెం సబ్ డివిజన్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఉపముఖ్య కార్యనిర్వాహక ఇంజనీర్ జగతి నాగేందర్ ను శుక్రవారం భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తోపాటు మిత్ర బృందం పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించి ఈ శుభ సందర్భంలో స్వీటు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించి వృత్తి పట్ల అంకిత భావం పట్టుదల కృషి దీక్ష దక్షతలు కఠోర పరిశ్రమ వినయం నీతి నిజాయితీ నిబద్ధతలు కలిగిన సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా అంచలంచెలుగా ఎదిగి ఈ రోజున పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్లో ఉప ముఖ్య కార్యనిర్వాహక ఇంజనీర్ స్థాయికి ఎదగడం అభినందనీయం అన్నారు. తనకు అత్యంత సన్నిహితుడైన జగతి నాగేందర్ సమర్థత గల మంచి అధికారి అని ప్రముఖ అంబేద్కర్ వాది అని వారి నిస్వార్థ విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ మార్గదర్శకంగా తీసుకోవాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ప్రశంసించారు. సన్మాన గ్రహీత నాగేందర్ మాట్లాడుతూ నిరంతర సేవా తత్వరుడు బహుముఖ ప్రజ్ఞాశాలి తన మిత్రుడు ఆచార్య డాక్టర్



మద్దెల శివకుమార్ నేతృత్వంలో ఈ అభినందన సత్కారం జరగడం ఎంతో ఆనందదాయకమని భారతరత్నం బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అభివృద్ధి కోసం పేద వర్గాల సముద్ధరణ కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఉపముఖ్య కార్యనిర్వాహక ఇంజనీర్ జగతి నాగేందర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడియా సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతోటి పాల్, రాష్ట్ర కార్యదర్శి మూడు గణేష్, గౌరవ సభ్యులు ప్రసాద్ నాయక్, జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మద్దెల సాయి సుధీర్, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాబాలకు పట్టని సమయపాలన, సిపి ఆదేశాలు బేఖాతరు

బోధన్ పట్టణం, మే 9, సమయం న్యూస్ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పీ.సాయి చైతన్య ఆదేశాలను బోధన్ పట్టణంలో కొన్ని దాబాలు బేఖాతరు చేస్తున్నాయి. రాత్రి 10:30 దాటిన తర్వాత కూడా అవి తెరిచి ఉండడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. బోధన్ నుండి నర్సి వెళ్ళే ప్రధాన రహదారిలో, బాబా గార్డెన్ ఫంక్షన్ హాల్ సమీపాన గల తెలంగాణ ప్రభుత్వ పోలీస్ శాఖ వారి పెట్రోల్ బంక్ ప్రక్కన గల ఓ దాబా, పెట్రోల్ బంక్ ఎదురుగా ఆలయం ప్రక్కన ఉన్న దాబాలు రాత్రి సమయం 10:30 దాటిన తర్వాత బయట లైట్లు ఆర్పి,




లోపల మాత్రం యధావిధిగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. తాళం వేసినట్లు నటించి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. ఇలాంటి కార్యకలాపాలు శాంతి భద్రతలకు ప్రమాదకరంగా మారుతాయని, యువత అసాంఘిక ప్రవర్తనకు లోనవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా బోధన్ చుట్టుపక్కల పలు దాబాలలో మద్యం సిట్టింగులు కొనసాగుతున్నాయి. ఈ దాబాల నిర్వాహకులు సీపీ ఆదేశాలను లెక్క చేయకపోవడం, చట్టాన్ని ఉల్లంఘించడం పై సంబంధిత స్థానిక శాఖ అధికారులు వెంటనే స్పందించాలని, వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు

**: పాల రామ గౌడ్**

రాయపోల్, మే 9: నిరుపేదలకు ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాలరామ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం మంతూర్ గ్రామానికి చెందిన బందరం మైసవ్వ. సాయిల కుమార్తె తేజస్వి పెళ్లికి గ్రామ పెద్దలతో కలిసి పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తి కలిగిస్తుందని. ఇందులో భాగంగానే పేద నిరుపేద వధూవులకు పుస్తేమట్టెలను అందించేను తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాయపోల్.దౌల్తాబాద్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో గతంలో కూడా నిరుపేద వధువులకు పుస్తె మట్టెలు అందించామని గుర్తు చేశారు. తమకు తోచిన విధంగా గ్రామాల్లో పేద ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుండడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి పేదలు ఆపద ఉంటే వెంటనే స్పందించి అండగా ఉన్నట్లు స్పష్టం చేశారు. తనకు పదవి ముఖ్యం కాదని. పేదలకు సేవ చేయడమే లక్ష్యమని. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ముమ్మరం చేపట్టి పేద ప్రజలు హృదయాలను గెలుచుకోవడమే ముఖ్యమైన ఉద్దేశమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం పేద ప్రజలు చేసుకోవాలని. తాము కూడా పేదలకు చేయూత ఇస్తామని తెలిపారు.రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికి పేదలకు సేవ చేస్తూ. నిరుపేద వధువులకు పుస్తె మట్టెలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తాము సంపాదించిన డబ్బులో కొంతమేరకైనా పేదలకు సేవచేసే భాగ్యం కలిగిందని ఆయన గుర్తు చేశారు. ఇకముందు కూడా గ్రామాల్లో పర్యటించి పేదలకు ఇలాంటి సమస్య ఉన్న తీరుస్తామని ఈ సందర్భంగా రామా గౌడ్ పేర్కొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

*** జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 9(సమయం న్యూస్): జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్ సి ఏ, ఏడిపి, డి ఎం ఎఫ్ టి, సిఆర్ఎస్, పి యం కెఎస్ వై, ఆర్టికల్ 275, నాబార్డ్, టీజీఎఫ్ డిసి నిధుల ద్వారా పురోగతిలో ఉన్న పనులు చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, బి టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, టీ జి ఎఫ్ డి సి పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ అన్నారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. నవభారత్ వారు నిర్వహిస్తున్న వృత్తి విద్య తరగతులపై విస్తృత ప్రచారం కల్పించాలని అదేవిధంగా నవభారత్ లో తయారయ్యే ఇటుకలు కేవలం 6 రూపాయలకే విక్రయిస్తున్నారని వాటిని ప్రభుత్వ కట్టడాలకు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడం ద్వారా నిర్మాణవ్యయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. నవభారత్ పరిసర ప్రాంతాలైన జగ్గు తండా ఎర్ర తండా అభివృద్ధికి వారి త్రాగునీటి ఇబ్బందులను తొలగించడానికి 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. సెక్షన్ 135 షెడ్యూల్ 7 ద్వారా పరిశ్రమలు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కోరారు. టీ జి ఎఫ్ డి సి పరిధిలో అడవిలో వెదురు, సుబాబులు, ఇప్ప, కరక్కాయ, చింత, వేప ఉసిరి విస్తృతంగా నాటడం ద్వారా గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 27 వేల ఎకరాల్లో టిటిసి సంస్థ కోసం జామ్ ఆయిల్ సాగు రైతులు చేపడుతున్నారని కానీ ఆ జామాయిల్ ఆకుల ద్వారా ఆయిల్ తయారీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించేలా ఐటీసీ సంస్థ వారు చర్యలు చేపట్టాలని అన్నారు. దానికిగాను ఐటిసి సంస్థ ప్రతినిధి పైలెట్ ప్రాజెక్టుగా ఆకులు సేకరించి ఆయిల్



ఎంత పరిమాణంలో వస్తుందో పరిశీలించి అమలు చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఆర్టికల్ 275 ద్వారా జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్లు, మార్చురీలు తదితర నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ సి ఎ, ఏడిపి, నాబార్డ్, పీఎం కెఎస్ వై నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిశ్రమల ప్రతినిధులకు జిల్లాలో ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 84 లక్షలు వ్యయంతో నిరుద్యోగ యువతకి ప్రభుత్వ ఐటిఐ ద్వారా వెల్డింగ్ పై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. వైద్య శాఖ పరిధిలో కేవలం ఒక్క రోజులోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరం ఉన్నచోట ఫ్యాన్లు బిగించామన్నారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా జిల్లాలోని అన్ని అంగన్వాడిలలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వారికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చాలా చోట్ల మరుగుదొడ్లు లేవని అదేవిధంగా అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కాబట్టి అన్ని పరిశ్రమల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని, సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బి టి పి ఎస్, ఐ టి సి పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు



# పెన్షన్ అమలుకు డిమాండ్ చేస్తూ బీజేపీ రాస్తారోకో

**: ఎమ్మార్వోకు వినతిపత్రం**

బోధన్ డివిజన్, పోతంగల్ మండలం, మే 9, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కొత్త పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేపట్టారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కల్లూరి హనుమండ్లు (బజరంగ్) మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. వయోవృద్ధులు, బీడి కార్మికులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళ, గీత కార్మికులు వంటి అర్హులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు చేయలేదని తెలిపారు. వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, శంకర్, మక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రభుత్వరంగ ప్రైవేట్

# పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలి

*** భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధవాతావరణ నేపథ్యంలో జిల్లాలోని పరిశ్రమలు కంపెనీల భద్రతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 9(సమయం న్యూస్): జిల్లాలోని ప్రభుత్వరంగ ప్రైవేట్ పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో ఎస్పీ సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఆయా పరిశ్రమలు కంపెనీలలో ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.






భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ దానికనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు వారి కుటుంబాలకు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం సారపాక ఐటిసీ, కేటీపీఎస్, బిటిపిఎస్, నవ లిమిటెడ్ కంపెనీల భద్రతాధికారులు సంబంధిత పోలీసు అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, ఐటిసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ, కేటీపీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బిటిపిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి ఇతర

# శ్రీరామ పాదుకలకు క్షీరాభిషేకం

*** భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనండి**

బోధన్ పట్టణం, మే 9, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న శ్రీ నగరేశ్వర, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ శనివారం ఉదయం భక్తిశ్రద్ధలతో శ్రీరామ పాదుకలకు క్షీరాభిషేకం నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని శ్రీరామ పంచపటిక్షేత్ర వ్యవస్థాపక ధర్మకర్త రామ్ రామ్ గురూజీ ఆధ్వర్యంలోనిర్వహించనున్నట్లుఆలయ కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క భక్తుడు తప్పకుండా పాల్గొనాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ఇందుకుగాను భక్తులు ఒక్కొక్కరు ఒక గ్లాసు పాలు, ఒక గ్లాసు నీళ్లు మరియు పుష్పాలు తీసుకురావాలని కోరారు.



కార్యక్రమం శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగుతుంది. ఈ మహత్తర కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరాముడి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# పిల్లర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

*** జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా శుభ్రం చేయాలి**

*** సీతారామ కాలువల ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలి**

*** సీతారామ కెనాల్ పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 9(సమయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని సీతారామయ్య ఎత్తిపోతల పథకం అక్విడెక్ట్(సూపర్ ప్యాసేజ్) కూలిన పిల్లర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కు వెళ్లే కాలువ మార్గంలో మాదాపురం దాటిన తర్వాత 48.3 కి.మీ వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే నీళ్లు కాలువలోకి బదులుగా బయటకు వెళ్లేలా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలింది కూలిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం నాటికి పిల్లర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా ఉన్న గడ్డి చెట్లను చెత్తను శుభ్రం చేయాలని వర్షాకాలం గోదావరికి నీటి ప్రవాహం రాగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలని



అప్పుడు నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కెనాల్ ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం నాటికి సీతారామ కాలువలో ఉన్న మరమ్మత్తులు మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. వచ్చే వర్షాకాలం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో ఉన్న చిన్న మధ్యతరహ చెరువులు ప్రాజెక్టులను నింపడానికి సన్నద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు వద్ద ప్యాకేజ్ 9 పనులను మంత్రి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో

epaper.samayamdaily.net
APTEL/2006/18267
సమయం


# పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదు

* **సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**
* **కొత్తగూడెం జర్నలిస్టుల సంఘాల నాయకుల డిమాండ్**
* **ఆంధ్ర టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**
* **అమరవీరుల స్తూపం వరకు మీడియా మిత్రుల ప్రదర్శన**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 9(సమయం న్యూస్): సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిలోకి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రవేశించి సోదాలు చేయడాన్ని నిరసిస్తూ, పెట్టిన అక్రమ కేసును నెత్తివేయాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీగా ఇక్కడ నుండి బయలుదేరి బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద వరకు చేరుకొని ఆంధ్ర పోలీస్ తీరును ఖండిస్తూ పెద్ద ఎత్తున జర్నలిస్టుల మిత్రులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పత్రికల స్వేచ్ఛను హరించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీసులు వ్యవహరించడం తీరు సరైంది కాదని దుయ్యబట్టారు. పత్రికా స్వేచ్ఛను హరించాలని చూస్తే తగిన రీతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి దినపత్రిక చీఫ్ ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పోలీసులు అన్యాయంగా అక్రమంగా కేసులు బనాయించడమే కాకుండా ఎటువంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా ఎటువంటి కోర్టు అనుమతు లేకుండా సెర్చ్ వారెంట్ లేకుండా నేరుగా ధనుంజయ రెడ్డి ఇంటిలోకి అన్యాయంగా అక్రమంగా పోలీసులు ప్రవేశించి వారి కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం ఇది క్షమించరాని నేరమని పోలీసుల అత్యుత్సాహంపై ఓవరాక్షన్ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ నిర్వహించాలని తెలిపారు. ఇలా పత్రిక స్వేచ్ఛను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు వ్యవహరించడానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం తీవ్రంగా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రింట్

# కల్దుర్కి గ్రామ ప్రజల రాస్తారోకో

బోధన్, మే 9, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కల్దుర్కి గ్రామ ప్రజలు ప్రధాన రహదారిపై ఇసుక టిప్పర్లను ఆపివేసి రాస్తారోకో కార్యక్రమం చాలా సేపటి వరకు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఆందోళన కార్యక్రమం నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు, గ్రామ ప్రజలు ప్రతిరోజు ఆందోళన కార్యక్రమం నిర్వహించినప్పటికీ కందగ్గాము, సిద్దాపూర్ మంజీరా నదులు నుంచి నిబంధనలకు వీరుద్ధంగా అనుమతుల పేరుతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకున్నంత వరకు ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూనే ఉంటామని గ్రామ ప్రజలు హెచ్చరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి గ్రామ ప్రజలను సముదాయించి శాంతింప చేశారు.

# యువత ఆలోచన ధోరణిలో మార్పు

* **స్వయం ఉపాధి వైపు అడుగులు**
* **సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ డాక్టర్ రాజలింగు మోతే**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 09 సమయం న్యూస్: చదువుకున్న వారు వ్యాపారం చేయాలన్న గతంలో తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపేవారని, వ్యాపారం అనేది చదువు అబ్బని వారికే అన్న ఆలోచన సమాజంలో ఉండగా, ప్రస్తుతం ఆ ధోరణి మారుతూ, నేటి సమాజంలో అనేకమంది యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారని సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ డాక్టర్ రాజలింగు మోతే తెలిపారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన కౌశిక్ అనే యువకుడు సమ్మర్ స్పెషల్ డ్రింక్స్ పేరుతో ఆర్కే 1 సమీపంలో చిరు వ్యాపారాన్ని ప్రారంభించగా, శుక్రవారం కౌశిక్ ను సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజలింగు మోతే, సభ్యులు నర్సయ్య, ఆర్ఎంపి డిఆర్ స్వామీ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో యువత ఆలోచన ధోరణి శరవేగంగా మారుతుందని, జీవితంలో రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. చిన్నదైనా, పెద్దదైన సిగ్గుపడకుండా, ఏదో ఒక పనిలో చేరి, యువత వారి కాల మీద వారు నిలబడాలని సూచించారు. డబ్బు విలువ తెలిసిన వారు కష్టపడి సంపాదించిన డబ్బులతో బతకాలని




కోరుకుంటున్నారన్నారు. నేటి ఇంటర్నెట్ యుగంలో సామాజిక మాధ్యమాలు, చలనచిత్రాలు వల్ల చెడు అలవాట్లకు బానిసై, తమ శ్రమ విలువను గుర్తించలేకపోతున్నారని, ఇటువంటి వారు మధ్య తరగతి కుటుంబంలోనే ఎక్కువగా కనబడుతున్నారని, అటువంటి వారికి కౌశిక్ ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.



# భారత ఆర్మీకి మద్దతుగా శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజలు

* **బోధన్‌లో ప్రత్యేక కార్యక్రమం**

బోధన్ పట్టణం, మే 9, సమయం న్యూస్ : కాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా శుక్రవారం రోజున నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోనీ నర్సి రోడ్డు ప్రాంగణంలో గల మారుతి మందిర ఆలయంలో భారత సైన్య రక్షణ కోసం, దేశ, ప్రజల రక్షణ కోసం విశేష పూజలు నిర్వహించడం జరిగింది. దేశం కోసం సింధూర్ ఆపరేషన్ వంటి శూరవీర కార్యాచరణలో పాల్గొంటున్న భారత ఆర్మీ జవాన్ల సాహసాన్ని అభినందిస్తూ, వారికి ధైర్యం, మనోధైర్యం కలిగించేందుకు బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ రాష్ట్ర కమిషనర్ మరియు వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగింది. జై భారత్ మాత నినాదాల మధ్య, దేశ రక్షణలో ఉన్న సైనికుల విజయాన్ని కోరుతూ శ్రీ ఆంజనేయ స్వామికి శాంతిపూజ, విశేషార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొని దేశానికి అంకితమైన ఆర్మీ జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలో పాల్గొనడం విశేషం.



# జిల్లాలో వేగంగా ధాన్యం సేకరణ

* **జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 09 సమయం న్యూస్: జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 251 కేంద్రాలు ద్వారా 7 వేల 990 మంది రైతుల వద్ద నుండి 65 వేల 970 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 39 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 355 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్ లోని 56 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.




# యోగ అందరికి ఉపయోగం

* **టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు డిఎస్పీ రెహమాన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 9 (సమయం న్యూస్): మానసిక ఒత్తిడి అధిగమించేందుకు యోగా ఒక్కటే అత్యుత్తమ మార్గమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ క్యాంపు శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మానవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. చిన్నప్పటి నుండే యోగ పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా చేకూరే ప్రయోజనాలను చెప్పి పిల్లల్లో స్ఫూర్తి నింపారు. శిక్షణ పొందిన వారికి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించి అభినందించారు.

# రైతు ఆదాయం పెంపొందేలా అవగాహన కల్పించాలి

* **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 09 సమయం న్యూస్: రైతులు శాస్త్రీయ పంట సాగులే కాకుండా భూసారం సంరక్షించుకునే విధంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మ్యాట్రిక్స్ సిఈఓ ఉదయ్ కుమార్ లతో కలిసి వ్యవసాయ డివిజనల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండలం వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, సూక్ష్మ నీటిపారుల శాఖ జిల్లా సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శాస్త్రీయ పంటలైన వరిధాన్యం వంటి పంటలను మార్పు లేకుండా సాగు చేయడం వలన భూసారం దెబ్బతింటుందని, పంట మార్పిడి విధానాన్ని అవలంభించడం వలన భూసారం పెంపొందించడంతో పాటు భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయల సాగు, వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా అధిక దిగుబడితో ఆదాయం పొందడమే కాకుండా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం పంట సాగు ప్రారంభం ఆలస్యం కావడంతో అకాల వర్షాల కారణంగా నష్టం జరుగుతుందని, ముందుస్తుగా పంట సాగు ప్రారంభించినట్లయితే ప్రకృతి వలన కలిగే నష్టాల నుండి బయట పడవచ్చని తెలిపారు. ఖరీఫ్ సన్నరకం వడ్ల పంట సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, రబీ సీజన్ లో పంట మార్పిడిని ప్రోత్సహించి అధిక ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో ఫెర్టిలైజర్, విత్తనాల నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని, ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు, ఆఫ్లైన్ నిల్వలను పరిశీలించాలని, మండలంలో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల ద్వారా అధిక దిగుబడి సాధించి ఆదాయం పొందుతున్న రైతుల ద్వారా రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు పంట సాగు మెళకువలు, దిగుబడి, మార్కెటింగ్, కనీస మద్దతు ధర ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీ జంతువుల నుండి పంట నష్టానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పామాయిల్ పంట సాగు చేసేలా రైతులకు వివరించాలని, గిరిజన ప్రాంతాలు, అటవీ, పోడు భూములలో వెదురు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని, మిగతా అనువైన ప్రాంతాలలో కూరగాయలు సాగు చేసేలా చూడాలని తెలిపారు. పప్పు ధాన్యాలు పంట సాగులో దిగుబడి అంచనా వేసి అధిక మొత్తంలో ఉన్నట్లయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న రైతులు పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి రోజు పంట సాగు ప్రక్రియను పర్యవేక్షిస్తూ ప్రతి చర్యను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పంట సాగులో సందేహాలు, అనుమానాలు ఉన్నా, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి 51,000 విరాళం !!

శివంపేట్, మే 9 (సమయం న్యూస్) : శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శ్రీ షిరిడి సాయిబాబా పంచవటి దేవాలయాల్లో జూన్ 3, 4, 5 తేదీలలో దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తన వంతుగా సహాయంగా, హైదరాబాద్లోని సెంచరీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ రూ. 51,000 విరాళాన్ని శ్రీ గురు పీఠం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్



మాట్లాడుతూ డాక్టర్ వేణుగోపాల్ ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, షిరిడి సాయినాథుల అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు. విరాళం అందించిన డాక్టర్ వేణుగోపాల్కు శ్రీ గురు పీఠం సభ్యులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.




## అంబర్ పేట, అజాద్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్

అంబర్ పేట,మే, 9(సమయం న్యూస్): అంబర్ పెట్ డివిజన్ ఆజాద్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి లోవాటర్ ప్రెషర్ నీటి సమస్యని పరిశీలించి సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను వివరించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ ఆజాద్ నగర్ లో తరచు లోవాటర్ ప్రెషర్ సమస్య ఉత్పన్నమవుతుండడంతో, మరోసారి ఇటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా ఎండాకాలంలో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రదీప్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,వినయ్, స్థానిక బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 09, సమయం న్యూస్: టూర్ ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లాలోని జైపూర్ లో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అతిథి గృహంలో రాత్రి బసకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా న్యాయమూర్తులు, డిసిపి ఎ భాస్కర్, సింగరేణి అధికారులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్

కంగ్టి 9మే (సమయం న్యూస్) : పేద ఇంటి ఆడ బిడ్డ ఇంట్లో పెండ్లి బాజాలు మోగాలని,చేయి చేయి కలుపుదాం....నిరుపేద అమ్మాయి పెళ్లికి సాయం అందిద్దాం అని పెళ్లి ఖర్చులకు తల్లిదండ్రుల దీనస్థితి తెలుసుకొని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సురేఖవెంకట్ రాథోడ్ ముకుందా నాయక్ తాండకు చెందిన చవాన్ దిగంబర్ కుమార్తె పెళ్లికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి కొంత ఊరట లభించింది.నిరుపేద కుటుంబానికి పెళ్లికి ఆర్థిక సహాయం అందించడం మంచి పని.ఇలాంటి సహాయాలు పేదలకు మరింత ఉపయోగపడతాయి

## ధాన్యం సొమ్ము ఎగవేసిన వ్యాపారి పోలీసుల అదుపులో రైతులకు రూ.4 కోట్లు బాకీ





బోధన్ గ్రామీణం, మే 9 సమయం న్యూస్ : రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి సొమ్ము చెల్లించకుండా మోసం చేసిన వ్యాపారిని బోధన్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కర్ణాటకకు చెందిన ఈ వ్యాపారి, గత సంవత్సరం కాలంగా కనిపించకుండా పోయాడు. రైతులు పోలీసులను ఆశ్రయించడంతో విచారణ ప్రారంభమైంది. పోలీసుల ప్రకారం, వ్యాపారి వివిధ గ్రామాల్లోని రైతుల వద్ద నుంచి లక్షల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశాడు. అయితే చెల్లింపు చేయకుండా తప్పించుకున్నాడు. మోసపోయిన రైతులు రూ.4 కోట్ల వరకూ తమకు బాకీ ఉందని ఆరోపిస్తున్నారు. శుక్రవారం నాడు పెద్ద ఎత్తున రైతులు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు బోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓ మచ్చేందర్ రెడ్డి వ్యాపారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

# గవర్నమెంట్ ఐటీఐ బోధన్‌లో మే 12న అప్రెంటిషిప్ జాబ్ మేళా

*** ఐటీఐ విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు**

బోధన్ పట్టణం, మే 9 సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మే 12, సోమవారం ఉదయం 10 గంటలకు అప్రెంటిషిప్/ జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ యాదగిరి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, డీజిల్ మెకానిక్, కోపాడ్రేట్ కోర్సుల్లో ఐటీఐ పాస్ అయిన విద్యార్థులు అర్హులు. జాబ్ మేళాలో




వరుణ్ మోటార్స్, టాటా మోటార్స్, రుద్ర మోటార్స్, బజాజ్ ఆటో, సుజిత్ టార్చ్ మిల్స్, ప్రీమియం ఎనర్జీస్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. పాల్గొనదలిచిన అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు బయోడేటాతో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ బోధన్‌కి హాజరు కావాలి. ఐటీఐ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్‌కు బలమైన పునాది వేయగలరు.

# జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా రవీందర్ రెడ్డి

*** సిద్దిపేట దిశా కమిటీ సభ్యుడిగా నియామకం**


రాయపోల్ .మే 9: జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) లో రాయపోల్ మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీ భాగన్నగారి రవీందర్ రెడ్డి గారు సభ్యునిగా నామినేట్ అవడం ఆయన రాజకీయ జీవితంలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ కమిటీలో సభ్యునిగా ఆయన నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా పార్లమెంట్ సభ్యుడు శ్రీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 16వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న



దిశ విస్తృత స్థాయి సమావేశానికి ఆయనకు అధికారిక ఆహ్వానం అందగా, తొలిసారి ఆయన ఈ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా మారే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు గారు ఉపాధ్యాయుడిగా, జర్నలిస్ట్, న్యాయవాది, శాసనసభ్యుడు, ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా సేవలో నిలబడ్డ అత్యంత మేధావి, అటువంటి నేత నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ప్రజల సమస్యలపై సున్నితంగా స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటున్నాను అని అన్నారు. జిల్లాలో పట్టణాలు కొంత అభివృద్ధి దిశగా సాగుతున్నా, ఇంకా అనేక గ్రామాలు చాలా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నాయి. నా శ్రద్ధ అంతా గ్రామీణ ప్రాంతాలపైనే ఉంటుంది. ప్రజల వాణిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ గారి సహకారంతో కేంద్ర పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయించే దిశగా పనిచేస్తాను. అభివృద్ధి ఓ పట్టణానికి పరిమితం కాకుండా చివరి గ్రామానికీ చేరేలా చేయడమే నా ధ్యేయం అని స్పష్టం చేశారు. చివరిగా, తన రాజకీయ ప్రస్థానంలో ముందుకు నడిపించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, మండల జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ. నా ప్రయాణం ఒక వ్యక్తిగత ప్రయాణం కాదని, అది సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సాగుతున్న సాధన అని భావిస్తున్నాను. నన్ను నమ్మిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తాను అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు.

# నగర ప్రజల అవసరాలను తీర్చేందుకు మై జిహెచ్ఎంసి యాప్

హైదరాబాద్, మే 09: (సమయం న్యూస్) : నగర ప్రజల అవసరాలను తీర్చేందుకు మై జిహెచ్ఎంసి యాప్ సమస్యల పరిష్కారం తో పాటు అవసరమైన సేవలు పొందేందుకు మై జిహెచ్ఎంసి ఉపయోగించుకోవచ్చు. ఈ యాప్ ద్వారా శానిటేషన్, ఇంజనీరింగ్, హెల్త్, స్ట్రీట్ లైట్, రోడ్స్, డ్రెయిన్ క్లీనింగ్, రోడ్ స్వీపింగ్ సమస్యల పై ఫోటో గ్రాప్ తో పాటుగా జియో లొకేషన్ ద్వారా ఫిర్యాదు చేస్తే డైరెక్ట్ గా పరిష్కారం కోసం సంబంధిత అధికారికి చేరుకుంటుంది. తమ సమస్య పరిష్కారం అయ్యిందో లేదో తెలుసుకోవడానికి చెక్ చేసుకునే వెసులుబాటు తో పాటుగా ఫీడ్ బ్యాక్ సబ్మిట్ చేసుకోవచ్చు. గ్రేటర్ ప్రజలు సర్వీసెస్ కూడా పొందవచ్చు. ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ టాక్స్, భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపు కోసం వెహికిల్ బుకింగ్ సింగిల్ క్లిక్ ద్వారా చేసుకోవచ్చు. క్రెడిట్, డెబిట్ కార్డు, యుపిఐ ద్వారా పేమెంట్ చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా చేసుకోవచ్చు. వీటితో పాటుగా జిహెచ్ఎంసి కార్యాలయాల లొకేషన్, వెదర్ అలెర్ట్, ఇంకా చాలా అవసరమైన సేవలు పొందవచ్చు. గ్రేటర్ ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్ మరింత ఈజీగా ఉపయోగం చేసుకొనే విధంగా ఉన్నందున ప్రజలు వినియోగించుకొని సేవలతో పాటు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం పొందవచ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ కోరారు. మై జిహెచ్ఎంసి యాప్ ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఈ రోజు మీ మొబైల్ లోని ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకొని సమస్యలు, సేవలు పొందవచ్చునని కమిషనర్ పేర్కొన్నారు. ఉపయోగించుకునే విధానం ఫోటో క్లిక్




ద్వారా మీ సమస్యను పంపవచ్చును. మీ సమస్య పరిష్కారం స్టేటస్ ను ట్రాక్ చేసుకొని ఏదైనా, ఎక్కడైనా స్టేటస్ ను చెక్ చూసుకోవచ్చు. సమస్య పరిష్కారం అయిన వెంటనే ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చును. లొకేట్ వార్డు ఆఫీస్ ఆప్షన్ లోకి వెళ్తే జిహెచ్ఎంసి ఆఫీస్ ల లొకేషన్ తెలుసుకోవచ్చు. ట్రేడ్ లైసెన్స్, పెట్ డాగ్ లైసెన్స్ కోసం అప్లై చేసుకునే ఫ్యూ క్లిక్ తో వెసులుబాటు ఉంటుంది.సిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.

# లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ల శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

*** కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ మే 08 : (సమయం న్యూస్) లైసెన్స్డ్ ల్యాండ్ సర్వేయర్ల శిక్షణ కోసం ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు మీ సేవ కేంద్రాలలో ఈ నెల 17వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూమి సర్వే అంటే భూమి రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే ప్రతి దరఖాస్తుదారుడు సీఎస్ఎస్ఎల్ఆర్ ద్వారా తెలియజేయబడిన తేదీ నుండి సర్వే/సబ్ డివిజన్ మ్యాప్ను కూడా సమర్పించాల్సి ఉంటుందన్నారు. అయితే సర్వే, ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో అర్హత కలిగిన సర్వేయర్లు సరిపడా సంఖ్యలో లేనందున, 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్స్ సర్వేయర్లను అర్హత ప్రాతిపదికన ఎంపిక చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. లైసెన్సు సర్వేయర్ గా ఎంపికైన వారు నెలకు సుమారు 30 వేల రూపాయలకు పైగా ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. లైసెన్స్ సర్వేయర్ గా ఎంపికైన వారికి జిల్లా కేంద్రంలో ఈ నెల 26 నుండి జూలై 26 వరకు రెండు నెలల పాటు (50 పని దినాలలో) శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ ముగింపులో పరీక్ష ఉంటుందని, ఈ పరీక్షలో థియరీ, ప్లాటింగ్ అండ్ ప్రాక్టికల్ అనే మూడు భాగాలు ఉంటాయన్నారు. పరీక్షలోని ప్రతి విభాగంలో 60 శాతం ఉత్తీర్ణత సాధించాలని, మొత్తం 3 పేపర్లలో ఉత్తీర్ణత సగటున 70 శాతానికి తక్కువ కాకుండా ఉండాలని తెలిపారు. శిక్షణ పొంది పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారు, ప్రభుత్వ సర్వేయర్ కింద 40 పని దినాల పాటు శిక్షణ కార్యక్రమంలో భాగంగా అప్రెంటిస్షిప్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. అప్రెంటిస్షిప్ శిక్షణ పూర్తయిన తర్వాత, లైసెన్స్ పొందడానికి డిపార్ట్మెంట్ నిర్వహించే అసెస్మెంట్ టెస్ట్లో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాలన్నారు. అసెస్మెంట్ టెస్ట్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత అభ్యర్థికి లైసెన్స్ ఇవ్వబడుతుందని కలెక్టర్ తెలిపారు. మొదటగా మూడు సంవత్సరాల కాలానికి లైసెన్సు జారీ కోసం అభ్యర్థులు నిర్ణీత రుసుము చెల్లించి సీ.ఎస్.ఎస్.ఎల్.ఆర్ కార్యాలయానికి దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. లైసెన్సు సర్వేయర్ గా ఎంపికైన వారు నెలకు 30వేల రూపాయలకు పైగా ఆదాయంతో కూడిన ఉపాధి పొందవచ్చని అన్నారు. శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 17.05.2025 నాటికి ఓ.సీ, బీ.సీ లు అయితే 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 18 నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఇంటర్మీడియట్లో గణితం సబ్జెక్టుతో కలిపి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత, లేదా డ్రాఫ్ట్స్మన్ (సివిల్) ట్రేడ్లో ఎన్.సీ.వీ.టీ సర్టిఫికేట్ మరియు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, తెలంగాణ. లేదా తత్సమానం నిర్వహించిన ఎస్.ఎస్.సీ పరీక్షలో ఉత్తీర్ణత, లేదా తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన సంస్థ నుండి సివిల్ ఇంజనీరింగ్లో డిప్లొమా లేదా డిగ్రీ ఉండాలని, లేదా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ సర్వేయర్ మరియు ఎస్టిమేటర్ కోసం ఇంటర్మీడియట్ (వృత్తి) కోర్సులో ఉత్తీర్ణత, లేదా భారతదేశంలోని సర్వేయర్ల సంస్థ నిర్వహించే ల్యాండ్ సర్వేయింగ్లో ఇంటర్మీడియట్ లేదా చివరి పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారు, లేదా తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే నాలుగు నెలల కాలానికి ల్యాండ్ సర్వేయింగ్లో సర్టిఫికేట్ కోర్సులో ఉత్తీర్ణత, లేదా కన్స్ట్రక్షన్ టెక్నాలజీ లేదా వాటర్ సప్లై అండ్ శానిటరీ ఇంజనీరింగ్ టెక్నీషియన్లో ఇంటర్మీడియట్ వొకేషనల్ కోర్సులో ఉత్తీర్ణత, లేదా ల్యాండ్ సర్వేయర్ సబ్జెక్టులో మూడు నెలల పాటు అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సర్టిఫైడ్ కలిగి ఉన్న వారు లైసెన్స్ సర్వేయర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు శారీరక దృఢత్వం కలిగి ఉండి, సివిల్ సర్జన్ నుండి సర్టిఫికేట్ను సమర్పించాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం ఓ.సీ అభ్యర్థులు రూ. 10,000/, బీ.సీలు రూ. 5,000/, ఎస్సీ/ఎస్టీలు రూ. 2,500/ రుసుము చెల్లించాలన్నారు. శిక్షణ నిమిత్తం నమోదు కోసం మీ సేవా కేంద్రం నుండి డౌన్లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారం కాపీ, టెన్త్, ఇంటర్మీడియట్ కాపీలు, ఐ టి ఐ (సివిల్), డిప్లొమా (సివిల్), బీ.టెక్ (సివిల్) వంటి మార్కుల మెమోతో పాటు నిర్దేశించిన విధంగా సాంకేతిక అర్హత సర్టిఫికేట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. చిరునామా రుజువుగా ఆధార్ కార్డు కాపీ, బి.సి, ఎస్.సి, ఎస్టీ అభ్యర్థులు తహశీల్దార్ జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. లైసెన్సు సర్వేయర్ కోసం ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 17వ తేదీ లోపు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి

*** జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి మే 09(సమయం న్యూస్) : జిల్లా భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం జిల్లా కొండాపూర్ మండలం, గొల్లపల్లి, గ్రామం లో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరుపాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. రైతులు సమర్పించిన దరఖాస్తులో భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు



హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన కొండాపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పుగా ఉండడం, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో మార్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద కొండాపూర్ మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగితా మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అంతకుముందు కొండాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సదస్సులలో ఆర్డిఓ రవీందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

**- బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి**

గుమ్మడిదల,మే 9,సమయం న్యూస్ : గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో గల శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, ఈ ఆపరేషన్ లో పాల్గొన్న భారత జవాన్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయం సాధించాలని వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఉగ్రవాదులను హతమార్చే క్రమంలో భారతదేశం ఆపరేషన్ సింధూర్ ను ప్రారంభించిందని, ఈ ఆపరేషన్ లో పాల్గొన్న భారత జవాన్లకు ఎలాంటి ఆటంకం కలగకుండా విజయం సాధించాలని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి, కార్యనిర్వాహణ అదికారి, భక్తులు పాల్గొన్నారు.

### విద్యాపరంగా జిల్లాను

# రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలి

*** బడి బాటలో విద్యార్థులందరూ నమోదు కావాలి.**

*** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ సిబ్బంది**

*** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

సంగారెడ్డి, మే 08 ( సమయం న్యూస్) : విద్యాపరంగా జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎంఈఓ లను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా ప్రమాణాలు కార్పొరేట్ దీటుగా మెరుగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిన నేపథ్యంలో వాటికి అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ జిల్లా పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించినందుకు మండల విద్యాధికారులను ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు ఇదే స్ఫూర్తితో రాబోయే బడిబాటలో అందరు విద్యార్థులను నమోదు చేసి ఏ ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా చూడాలన్నారు గ్రామంలోని ప్రతి ఒక ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు 15 సంవత్సరాలు నిండిన నిరక్ష రాశ్యులను గుర్తించి వారికి "ఉల్లాస్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని స్వయం సహాయక బృందాల సహకారంతో అక్షరాస్యులుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టాలన్నారు .చదవడం రాయడం వచ్చిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ మరియు ఓపెన్ ఇంటర్లో నమోదు చేయాలన్నారు 100% విద్యార్థులను నమోదు చేసి రాబోయే విద్యా సంవత్సరంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహకారంతో విద్యార్థులకు



నాణ్యమైన విద్యను అందించాలన్నారు విద్యా పరంగా జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో ఉంచాలన్నారు పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ తప్పనిసరిగా జూనియర్ కళాశాలలో నమోదు చేసుకునే విధంగా వారికి క్యారియర్ గైడెన్స్ కల్పించాలన్నారు ప్రతి శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులకు మన బడిలో ఉన్న వసతులు అన్నింటిని చూపించి వాటి గురించి వివరించి తప్పనిసరిగా విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో హాజరైన అంగన్వాడి సూపర్వైజర్ లందరికీ పదవ తరగతి పూర్తయిన బాలికలందరూ తప్పనిసరిగా పై చదువులు చదువుకునే విధంగా చూడాలని ఎట్టి పరిస్థితుల్లో బాల్యవివాహాలు జరగకుండా చూసే బాధ్యత అంగన్వాడీ సిబ్బంది దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ , జిల్లా సంక్షేమ అధికారిని, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్, వయోజన విద్యాధికారి,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ASO నవీన్ సేర్ఫ్ అధికారులు పాల్గొన్నారు.



## ఆలయాలు ఆధ్యాత్మిక శోభను పెంచుతాయి

**- త్రిదండి రామచంద్ర రామానుజ జియార్ స్వామి**

గుమ్మడిదల , మే 9, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానాన్ని శ్రీమద్ పరమహంస పరివ్రజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ స్వామి వారు శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. జియార్ స్వామి వారు నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీరామచంద్రస్వామి దేవస్థానాన్ని పర్యవేక్షించారు. నిర్మాణ పనుల పురోగతిని ధర్మకర్తలు దేవాలయ సమితి సభ్యులతో చర్చిస్తూ అవసరమైన మార్గదర్శకాన్ని అందించారు. ఈ సందర్భంగా జియార్ స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను పెంచుతాయని దానివల్ల గ్రామంలో సుఖశాంతులు వెలసిల్లుతాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కె.వి నరసింహచార్యులు, రంగనాథ చార్యులు, అచ్యుత్ రామన్, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి ,రవీందర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నిజాలా పూర్, మహమ్మద్ హుస్సేన్ పల్లి లో రెవెన్యూ సదస్సులు

*** పాల్గొన్న కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్, మే 09 :( సమయం న్యూస్): భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా మూసా పేట్ మండలం నిజాలా పూర్, మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయంల ఆవరణలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ విజయేందిర పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా



ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటేసంబంధితరెవెన్యూఅధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మూసా పేట్ మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పుగా ఉండడం, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో మార్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మూసా పేట్ మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగితా మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో తహశీల్దార్ రాజు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జవహర్‌నగర్‌లో ముగ్గురు కార్మికుల దుర్ఘటన బాధకారం

*** మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

*** బాధిత కుటుంబాలకు పరిహారం**

హైదరాబాద్, మే 09: ( సమయం న్యూస్) : జవహర్‌నగర్‌లో జరిగిన విషాదకర ప్రమాదంలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి విచారం వ్యక్తం చేసారు. జవహర్‌నగర్‌లో జరిగిన విషాద ఘటనపై శుక్రవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శానిటేషన్అధికారులు, రామ్కి ప్రాజెక్టు యాజమాన్యంతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా రామ్కీ ప్రాజెక్టు యాజమాన్యం ప్రమాద కారణాలను మేయర్ కు వివరించారు. భవిషత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాంకీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అగర్వాల్ ఈ ఘటనపై స్పందిస్తూ, ఇది అనుకోని ప్రమాదమని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టు నిబంధనల ప్రకారం ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 15 లక్షల పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా, మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ. 4 లక్షల పరిహారం ఈరోజే మంజూరు చేసినట్లు మేయర్ కు వివరించారు. మేయర్ స్వయంగా నగరంలో పారిశుధ్య పరిస్థితిని సమీక్షించి,నగర శుభ్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే మిస్ వరల్డ్ పోటీలో ghmc భాగస్వామ్యం అవుతు న్న ందున నగరాన్ని మరింత శుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి చర్య మార్గదర్శిగా ఉండాలని మేయర్ తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నిర్మల్ మే09(సమయం న్యూస్) : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షల సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినవారిలో వివిధ శాఖల అధికారులు గోవింద్, జీవరత్నం, శ్రీనివాస్, విజయలక్ష్మి, నరసింహారెడ్డి, అశోక్, శంకరయ్య, రామ్ గోపాల్, విష్ణువర్ధన్, ఖాలిక్ అహ్మద్, రాజేందర్, సుభాష్ తదితరులు ఉన్నారు.

# భారత్ - పాక్ ఉద్రిక్తతల ఎఫెక్ట్..
# ఐపీఎల్ 2025 వారం పాటు వాయిదా




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ వాయిదా పడింది. భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ టోర్నీ నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లను వారం రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ''ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఫ్రాంఛైజీలు ఆటగాళ్ల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశాయి. దీనిపై ఐపీఎల్ పాలక మండలిలో చర్చించాం. ప్రసారకర్తలు, స్పాన్సరర్లు, అభిమానుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. మన సాయుధ బలగాల స్థైర్యం, సన్నద్ధతపై మాకు పూర్తి విశ్వాసం ఉన్నప్పటికీ.. అందరి అభిప్రాయాలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నాం.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశానికి బీసీసీఐ పూర్తి మద్దతు ప్రకటిస్తోంది. మన సాయుధ బలగాల ధైర్యం, నిస్వార్థ సేవకు సెల్యూట్ చేస్తున్నాం'' అని ఐపీఎల్ తమ 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చింది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతో టోర్నీని కొంతకాలం వాయిదా వేసినట్లు బీసీసీఐ అధికారులు పేర్కొన్నారు. ''ఓవైపు దేశం యుద్ధం చేస్తుంటే.. ఇలాంటి సమయంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం సరైంది కాదనిపించింది'' అని వెల్లడించారు. ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ భద్రతా కారణాలరీత్యా మధ్యలోనే రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ లఖ్‌నవూ ఆర్సీబీ మధ్య లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సి ఉండగా.. నేటి నుంచి నిలిపివేత అమల్లోకి రానుంది. ప్రస్తుత సీజన్‌లో ఇంకా 12 లీగ్ మ్యాచులు ఉన్నాయి. రెండు క్వాలిఫయర్లు, ఒక ఎలిమినేటర్, ఫైనల్ మ్యాచ్ మిగిలి ఉంది. షెడ్యూల్ ప్రకారం మే 25న కోల్‌కతా వేదికగా ఐపీఎల్ ఫైనల్ ఉంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ (16), బెంగళూరు (16), పంజాబ్ (15), ముంబయి (14) ఉన్నాయి.

*** ఐపీఎల్ ఆటగాళ్ల 'ప్రత్యేక రైలు'కు అనుమతి లేదా?**

భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో ఐపీఎల్ (IPL) నిరవధికంగా వాయిదా పడింది. ధర్మశాలలో ఉన్న పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లను, సిబ్బందిని అక్కడినుంచి ఢిల్లీకి తరలించేందుకు తొలుత ప్రత్యేక రైలును బీసీసీఐ ఏర్పాటుచేసింది. వందేభారత్‌లో తరలించేందుకు సిద్ధమైంది. అయితే, తాజా కథనాల ప్రకారం.. ఆ రైలు వెళ్లేందుకు రైల్వేశాఖ అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది. పఠాన్‌కోట్ మీదుగా వెళ్లాల్సిన నేపథ్యంలో రిస్క్ తీసుకోదలుచుకోలేదని రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో మరోవిధంగా ఆటగాళ్లను తరలించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తోంది. బస్సుల్లో ఢిల్లీకి తీసుకెళ్లాలని భావిస్తోంది.

## మేమంతా మీ వెంటే..
## త్రివిధ దళాలకు మద్దతుగా క్రీడాకారులు



'ఆపరేషన్ సిందూర్' అనంతరం భారత్ పాక్ మధ్య అలజడి వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. దేశ సరిహద్దుల్లో పాక్ పాల్పడుతున్న దుశ్చర్యలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది. దేశ ప్రజల సంరక్షణ కోసం శ్రమిస్తోన్న త్రివిధ దళాలకు దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది. సైన్యం సేవలను కొనియాడుతూ తాజాగా పలువురు క్రీడాకారులు సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. సైన్యం వెంటే తాము ఉన్నట్లు తెలిపారు.

* ''దేశ సంరక్షణలో భాగంగా మన సైన్యం తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని గౌరవిస్తున్నా. మన దేశ గౌరవాన్ని పెంచడంలో వారు ఎప్పుడూ ముందుంటారు. కాబట్టి, ఇలాంటి క్లిష్ట సమయాల్లో తప్పుడు కథనాల వ్యాప్తి, అలాంటి వార్తలను నమ్మకుండా ప్రతీ భారతీయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి'' : **క్రికెటర్ రోహిత్ శర్మ**

* ''క్లిష్ట సమయంలో అనుక్షణం దేశాన్ని సంరక్షిస్తోన్న మన సైనికులకు సెల్యూట్. మన వీరుల అచంచల ధైర్యసాహసాలకు, దేశం కోసం వారితోపాటు వారి కుటుంబాలు చేసే త్యాగాలకు మనమంతా ఎప్పటికీ రుణపడి ఉండాలి'' **: విరాట్ కోహ్లీ**

* ''మీ ధైర్యం, క్రమశిక్షణ, త్యాగమే మన జాతికి బలం. ఆపరేషన్ సిందూర్ వంటి పరిస్థితుల వేళ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మీ ధైర్యం, నిస్వార్థ సేవలను ఎల్లవేళలా మేము గుర్తు చేసుకుంటాం. దేశం మొత్తం మీ వెంట నడుస్తోంది'' : **బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు**


* ''జమ్మూపై పాక్ చేపట్టిన డ్రోన్ దాడిని సమర్థవంతంగా అడ్డుకున్న పోరాట యోధులను గౌరవిద్దాం'' **: క్రికెటర్ శిఖర్ ధావన్**

## ప్రేమను 'సంపాదించుకోవద్దు'



ఇలియానా.. ఒకప్పుడు టాలీవుడ్‌ని ఒక ఊపు ఊపిన ఈ ముద్దుగుమ్మ గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన అతి తక్కువ టైంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. కిక్, పోకిరి, జులాయి.. వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు తన ఖాతాలో వేసుకుంది. నటనతోపాటు అందం పరంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. కానీ అంతే త్వరగా ఇక్కడ ఆఫర్లు తగ్గడంతో బాలీవుడ్ కి వెళ్లిపోయిన ఈ అమ్మడు, అక్కడ కూడా పర్వాలేదు అనిపించుకుంది. ఇలియానా చివరిసారిగా శిర్షా గుహ ఠాకుర్ దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ 'దో ఔర్ దో ప్యార్'లో కనిపించింది. ఈ చిత్రంలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ తదితరులు నటించారు. ఇక పోతే ప్రజంట్ ఈ గోవా బ్యూటీ సినిమాలను తగ్గించుకుని, పూర్తిగా పర్సనల్‌లైఫ్‌పైనే ఫోకస్‌చేసింది. త్వరలోనే రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న ఈబ్యూటీ తాజాగా సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్‌తో ముచ్చటించింది. ఒక అభిమాని పిల్లలు మంచిగా పెరగాలి అంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి? అని అడిగారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇలియానా.. 'పిల్లల్ని ప్రేమ 'సంపాదించుకోవాలి' అనే విధంగా మాత్రం పెంచను. ఎందుకంటే నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి అది. ప్రేమ స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చేది కాదు. గౌరవం ఆనందంలా ప్రేమ కూడా సహజంగా వచ్చేది. 'ప్రేమ సరిపోలేదు' అనే భావన అస్సలు వారికి రాకూడదు. నేను సంతోషంగా, ఆరోగ్యంగా జీవించే దయగల పిల్లలుగా పెంచాలనుకుంటున్నాను. అందరు పేరెంట్స్ అలానే భావిస్తారు. పిల్లలు ఎంతగా ప్రేమించబడుతున్నారో తెలుసుకోవడానికి నేను నా వంతు కృషి చేస్తాను. సహజ సిద్ధమైన తల్లి ప్రేమ, ఎమోషన్స్‌ని ఇష్టపడతాను' అని చెప్పుకొచ్చింది. కాగా.. ఇలియానా 2021లో విదేశీ ప్రియుడు మైఖేల్ ని పెళ్లాడిన సంగతి తెలిసిందే.

## నిధి వెయిటింగ్



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అందంతోపాటు అభినయం కలిసి ఉన్న హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. అయితే మంచి నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ఈ అమ్మడు.. కెరీర్ విషయంలో మాత్రం వెనుకబడి పోయింది. తెలుగులో మిస్టర్ మజ్ను, సవ్యసాచి చేసినా రాని పాపులారిటీ ఒక్క ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత కెరీర్ ఒక రేంజ్ లో దూసుకెళ్తుందని అనుకోగా.. ఆశించిన స్థాయిలో వెళ్లలేదు. ముఖ్యంగా ఈ భామ తీసుకుంటున్న గ్యాప్ ఆడియన్స్ నుంచి ఆమెను దూరం చేస్తుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత గల్లా అశోక్ హీరోతో పాటు తమిళ్ లో ఈశ్వరన్, భూమి చిత్రాలు చేసింది. కోలీవుడ్ లో ఈశ్వరన్ హిట్ అందుకోగా..ఈ అమ్మడి కోసం అక్కడ గుడి కూడా కట్టే రేంజ్ కి వెళ్లింది. ఇక తెలుగులో మళ్లీ మూడేండ్ల తర్వాత హరి హర వీరమల్లు, రాజా సాబ్ సినిమాలతో వస్తుంది నిధి. ఆఫ్టర్ గ్యాప్ ఈముద్దుగమ్మ ఈ రెండు చిత్రాలతో మళ్లీ తన ఫ్యాన్స్ ని మెస్మరైజ్ చేయాలని చూస్తుంది. ఆమె ఫ్యాన్స్ కూడా అందుకే వెయిట్ చేస్తూ ఉన్నారు. రాబోయే మూవీల్లో ఏ ఒక్కటి హిట్ పడినా టాలీవుడ్ లో ఈఅమ్మడు మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. టాలీవుడ్‌లో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హంగామా నడుస్తుండగా.. నిధి కూడా అలాంటి ఒక ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నట్టు తెలుస్తోంది.

**సినిమా**

## అన్నింటి కంటే దేశం ముఖ్యం

**: 'అబీర్ గులాల్' నటి**



అన్నింటి కంటే దేశం ముఖ్యమని నటి రిద్ధి డోగ్రా అన్నారు. తాను నటించిన 'అబీర్ గులాల్' సినిమా వాయిదాపై అలా స్పందించారు. పాకిస్థాన్ నటుడు ఫవాద్‌ఖాన్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కావాల్సిన ఉండగా.. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా వాయిదా పడింది. ఈ క్రమంలో ఆమె ఓ చిట్‌చాట్‌లో మాట్లాడారు. సినిమాకి సంబంధించి ప్రస్తుతానికి ఏ విశేషాలు చెప్పలేనని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఈ సినిమాని భారత ప్రభుత్వం బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. ఆర్తి ఎస్. బగ్దీ తెరకెక్కించిన ఈ సినిమాలో రిద్ధి కీలక పాత్ర పోషించగా వాణీ కపూర్ హీరోయిన్.

## ఇండియన్ ఆర్మీ ఫొటోలు, వీడియోలు తీయొద్దు



**: రాజమౌళి**

భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై ప్రముఖ దర్శకుడు రాజమౌళి స్పందించారు. పాజిటివ్‌గా, అప్రమత్తంగా ఉంటే విజయం మనదే అని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దేశ రక్షణ కోసం పోరాటం చేస్తున్న సాయుధ దళాలను కొనియాడారు.

**"ఒకవేళ భారత సైనిక చర్యలను చూస్తే.. ఫొటోలు, వీడియోలు తీయొద్దు. వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయొద్దు. అలా చేస్తే.. శత్రువుకు సాయం చేసినట్టే. అనధికారిక ప్రకటనలు, అసత్య ప్రచారం నమ్మకండి" -ఎస్ఎస్ రాజమౌళి**

### విజయ్ దేవరకొండ సాయం..

సాయుధ దళాలకు సాయం చేసేందుకు విజయ్ దేవరకొండ ముందుకొచ్చారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా విరాళం ప్రకటించారు. తన రౌడీ బ్రాండ్ దుస్తుల ప్రాఫిట్‌లో కొంత భాగాన్ని ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

### శాంతిని కోరుకోవడమంటే : రష్మిక

శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. "ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటున్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండి" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.